సూర్య
నేటి దినపత్రిక
శుక్రవారం29 డిసెంబర్ 2023 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# తుఫాన్ పనులకు రెవెన్యూ గ్రహణం

- అక్రమాలకు సై! - ప్రజల ఇబ్బందైతే ఏమి?
- ఎన్నికల ముంగిట అధికారుల నిర్లక్ష్యం

గూడూరు, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుఫాన్ దాటికి చిన్నా బిన్నం అయిన రహదారుల మరమ్మత్తులకు రెవెన్యూ గ్రహణం పట్టుకుంది. ఇప్పటికే నెల రోజులు గడుస్తుండగా రహదారుల మరమ్మతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ముంచుకుస్తున్న వేళ ప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపడుతున్న ఇలాంటి అధికారుల కారణంగా చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంది. డివిజన్ పరిధిలోని కోట, చిల్లకూరు, చిట్టమూరు, వాకాడు మండలాల్లో పలు గ్రామాల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు తక్షణం చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఆలస్యం అయినా పనులు చేపట్టేందుకు ఆర్అండ్‌బి అధికారులు చర్యలు తీసుకున్న తర్వాత రెవెన్యూ అధికారులు అడ్డంకులు కల్పిస్తున్నట్లు తెల్సింది.



ఆర్అండ్‌బి ఉన్నతాధికారులు రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన గ్రావెల్‌ను ఆయా మండలాల్లో ఉన్న దగ్గర ప్రదేశాల నుంచి సేకరించుకునే విధంగా పనులు నిర్ణయించినట్లు తెల్సింది. అందుకునుగుణంగా ఆయా మండల తహసిల్దార్లకు ఆర్అండ్‌బి ఉన్నతాధికారులు ఆర్‌డిఓతో చర్చించి సూచిస్తూ గుత్తేదారులకు ఇచ్చి పంపినట్లు తెల్సింది. అయితే అన్ని మండలాల్లో తహసిల్దార్లు అనుమతులు ఇచ్చినా చిల్లకూరు తహసిల్దార్ నాన్చుతున్నట్లు తెల్సింది. ఇప్పటికే నెల రోజులుగా పది గ్రామాల ప్రజలు కోట, విద్యానగర్‌లలోని విద్యా సంస్థలకు చదువుకునేందుకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎట్టకేలకు రహదారి మర్మతులకు ఆర్అండ్‌బి అధికారులు చర్యలు తీసుకుంటుంటే తహసిల్దార్ అడ్డు చెప్పడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలో అక్రమ గ్రావెల్ వ్యాపారం రెవెన్యూ కనుసన్నల్లో యధేచ్ఛగా సాగుతుంటే ప్రభుత్వ అవసరాలకు గ్రావెల్ కావాలంటే లెక్కలు వేయడంఇక్కడ లేదు, అక్కడ లేదంటూ ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల ముంగిట ప్రభుత్వం అబాసుపాలు చేసే విదంగా అధికారులు వ్యహరించడంపై విమర్శలు వస్తున్నాయి. ఆర్‌డిఓ రహదారులకు అవసరమైన మట్టి తవ్వుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఇలా వ్యవహరించడంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. అన్ని మండలాల్లో తహసిల్దార్లు రహదారుల మరమ్మతులకు మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వడంతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు పూర్తి చేయగా చిల్లకూరులో అనుమతి ఇచ్చేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. చిల్లకూరు తహసిల్దార్ ఇకనైనా పల్లమాల కోత్తపాళెం, పల్లమాల కోవూరువారిపాళెం రహదారుల మరమ్మతులకు అవసరమైన గ్రావెల్ తవ్వకాని చర్యలు తీసుకుంటే తీసుకోవలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ మైనింగ్‌లో ఉన్నతాధికారులకు వాటాలు..సీఎస్, డీజీపీ, కలెక్టర్, ఎస్పీ, డీఎంజీపై క్రిమినల్ కేసు

- వరదాపురంలోని ప్రభుత్వ భూముల్లో వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ ను ఎత్తేశారు - ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు బయటపడినా అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గం
- ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించబోతున్నాం - మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



2లో

## చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మవద్దు : ఎంపీ ఆదాల

- నేడు మీ మీ ఇళ్లకు వచ్చే వారు రేపు మనకు అవసరాలకు కనపడతారా ఆలోచించండి : ఎంపీ ఆదాల - 31వ డివిజన్ ట్రైలర్స్ కాలనీలో వై ఏపీ నీడ్స్ జగన్



నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సగం కూడా నెరవేర్చలేని వ్యక్తి చంద్రబాబు నాయుడని, ఆయన మాటలు ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఏనాడు కూడా ప్రజలకు ఇచ్చిన మాటమీద నిలబడని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఎంపీ అదాల పేర్కొన్నారు. అటువంటి వ్యక్తికి పొరపాటున కూడా 2024 ఎన్నికల్లో మద్దతు ఇవ్వద్దని ప్రజలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. నేడు నియోజకవర్గంలో మీ మీ ఇళ్లకు వచ్చి మద్దతు

మిగతా 2లో

## భోజనం చేసేవారి సంఖ్య మరింత పెంచాలి

- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్): అంగన్వాడీ పిల్లలందరికీ భోజనం అందేలా, భోజనాలు చేసేవారి సంఖ్య పెరిగే విధంగా ఐసీడీఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఆదేశించారు. గురువారం

మిగతా 2లో

# చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మవద్దు : ఎంపీ ఆదాల



అడుగుతున్న వారు రేపు ఏమైనా అవసరాలు మనకు వస్తే కంటికి కనబడతారా...?? అనే విషయాన్ని స్థానిక ప్రజలు గమనించాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 31వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లోని టైలర్స్ కాలనీలో మా నమ్మకం నువ్వే జగన్కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా నాలుగున్నర సంవత్సరాల పైబడి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలిపే డిస్ప్లే బోర్డును ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర మేయర్ పోట్లూరి స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డివిజన్ ఇంచార్జీలు చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్, చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిస్ప్లేబోర్డులోని వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలను కార్యక్రమానికి హాజరైన ప్రజలకు సచివాలయం సిబ్బంది క్షుణ్ణంగా వివరించారు. ఏ పథకం ద్వారా లబ్ధిదారులు ఎంతెంత లబ్ది చేకూరిందో ప్రజలకు తెలియజేశారు. అనంతరం వై ఏపీ నీడ్స్ జగన్లికార్యక్రమం నిర్వహణలో భాగంగా టైలర్స్ కాలనీలో వైస్సార్సీపీ జెండాను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల లిజై జగన్, జై జై జగన్' వర్ధిల్లాలి ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం, జిందాబాద్ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం, జై ఆదాలన్న, జై జై ఆదాలన్నఅనే నినాదాలు మధ్య ఆవిష్కరించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మనకు ఎవరైతే మేలు చేస్తారో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పథకాల రూపంలో సక్రమంగా అమలు చేస్తారో వారిని ప్రతి ఒక్కరూ మంచి మనస్సుతో ఆశీర్వదించాలన్నారు. పాదయాత్రలో పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి ప్రజల కష్టాలను సమస్యలను స్వయంగా చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర కరోనా పరిస్థితిలు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించి ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను నేటికీ సక్రమంగా, సమర్ధవంతంగా ప్రజలకు అందిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మనందరి బాగోగులు, సంక్షేమంతోపాటు మన బిడ్డల బ్రతుకులు మారాలని అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి, ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున పోటీ చేసిన తనకు మీ సంపూర్ణం మద్దతు ఇవ్వాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. తాను నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంచార్జీగా బాధ్యతలు తీసుకున్న 6 నెలల కాలంలో 31వ డివిజన్ అభివృద్ధి కోసం 7 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 4 కోట్ల రూపాయలు అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని, మరో 3 కోట్ల రూపాయల నిధులతో వివిధ రకాల అభివృద్ధి నిర్మాణ పనులు డివిజన్లో జరుగుతున్నాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఆ పనులు కూడా మరో రెండు నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలియజేశారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని అది ఎక్కడ ఆగదని ప్రజా అవసరాల నిమిత్తం అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని ఎంపీ ఆదాల పేర్కొన్నారు. అది చేస్తాం ఇది చేస్తామంటూ మాయమాటలు చెప్పేవారిని నమ్మవద్దని స్థానిక ప్రజలకు ఎంపీ ఆదాల సూచించారు. నేడు మీ మీ ఇళ్లకు వచ్చే వారు రేపు మనకు ఏమైనా అవసరాలకు ఉపయోగపడతారా....?? అసలు కంటికి ఎక్కడైనా కనబడతారా...?అనే విషయాన్ని ఒక్కసారి ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు జీవీ ప్రసాద్, ఏ. చంద్ర రెడ్డి, నాయబ్ రసూల్, నందూరి హరిత రెడ్డి, ఖాదర్ మస్తాన్, రఫీ, ఓబుల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, విజయరామరెడ్డి, నరసింహారాజు, సందానీ, ఉదయ్, పద్మనాభరెడ్డి, కామాక్షమ్మ, లక్ష్మయ్య, గౌస్, బాలు, అజీజ్ తదితరులతోపాటు ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, వేలూరు శివసునీల్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# భోజనం చేసేవారి సంఖ్య మరింత పెంచాలి



కలెక్టర్ కార్యాలయంలో అంగన్వాడీ పిడి, సి డి పి ఒ లతో అంగన్వాడీ కార్య కలాపాల పై కలెక్టర్ సమీక్ష చేశారు. జిల్లాలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా పిల్లలకు భోజనం వండి అందించేందుకు ఏర్పాట్లు చేశామని , ఈ మేరకు డి ఆర్ డి ఎ అధికారుల ద్వారా ఆదేశాలు ఇచ్చామన్నారు.అంగన్వాడి వర్కర్లకు డిమాండ్లను నెరవేరుస్తూ న్న అంశాలను,ప్రభుత్వ విధానాన్ని వివరించి వారు విధులలో చేరే విధంగా వారిని చైతన్యం చేయాలన్నారు.బాలామృతమ్ పూర్తి స్థాయిలో పంపిణీ అయ్యే విధంగా చూడాలని అన్నారు.రాబోయే నెలకు ఆంగన్ వాడీలకు రావలసిన పాలు,బాలామృతం, టేక్ హెూమ్ రేషన్,తీసుకోవడానికి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పిడి ఐసిడిఎస్ హేనాసుజన్, జిల్లా లోని సి డి పి ఒ లు పాల్గొన్నారు.

# ఎంపీ ఆదాల సమక్షంలో 50 కుటుంబాలు చేరిక

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ ఆదాల

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 31వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టైలర్స్ కాలనీకి చెందిన 50 టిడిపి కుటుంబాలు వైఎస్ఆర్సిపిలో చేరారు. గురువారం 31వ డివిజన్లోని టైలర్స్ కాలనీలో ఆ డివిజన్ నాయకులు నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్ ల ఆధ్వర్యంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి కండువా కప్పుకున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన 50 టిడిపికి చెందిన కుటుంబాలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి వైకాపాలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైఎస్ఆర్సిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఏ కష్టం



వచ్చినా అన్ని సమయాల్లో అందుబాటులో ఉండి అండగా ఉంటానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీలో చేరిన టిడిపి మద్దతుదారులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, 31వ డివిజన్ ఇంచార్జీలు చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, టీవీఎస్ కమల్, బోయిల్ల ఆదిరెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అక్రమ మైనింగ్‌లో ఉన్నతాధికారులకు వాటాలు..సీఎస్, డీజీపీ, కలెక్టర్, ఎస్పీ, డీఎంజీపై క్రిమినల్ కేసు

**నెల్లూరు,మేజర్న్యూస్:** పొదలకూరు మండలం తాటిపర్తి పంచాయతీలోని వరదాపురాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మరో కేజీఎఫ్ గా మార్చేశారు సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మైన్లలో నిక్షిప్తమైన వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ ను కొల్లగొట్టేస్తున్నారు .క్రమ మైనింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని డిసెంబర్ 2వ తేదీన సందర్శించి జీపీఎస్ ఆధారాలతో సహా ఎస్పీ నుంచి డీజీపీ వరకు, కలెక్టర్ నుంచి సీఎస్ వరకు, మైనింగ్ డీడీ నుంచి డీఎంజీ వరకూ అందరికీ ఫిర్యాదు చేశాంమరోవైపు డిసెంబర్ 7న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కూడా అక్రమ మైనింగ్ ఆపాలని అధికారులను ఆదేశించిందిఅయినా అక్రమ మైనింగ్ ఆపలేదు. డిసెంబర్ 16న నేను నేరుగా మైన్లలోకి వెళ్లి మూడు రోజుల పాటు సత్యాగ్రహం చేపట్టానుమైన్లలో పెద్దసంఖ్యలో ప్రొక్లెయిన్లు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మైనింగ్ సామగ్రితో పాటు ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చాంఅత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాల వివరాలను పక్కా అధారాలతో పైన పేర్కొన్న అధికారులందరి దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు. మైన్లలో జరుగుతున్న భారీ పేలుళ్లతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని సమీపంలో నివాసం ఉంటున్న గిరిజనులు వచ్చి ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టరేట్ లో జరిగే స్పందన కార్యక్రమంలో మా నాయకులు, ప్రజాప్రతినిధులు ఆధారాలను అధికారులకు చూపించారు. వైజాగ్ లో ఉండే సెంట్రల్ ఎక్స్ ప్లోజివ్స్ డిపార్టుమెంటు డీడీకి ఫిర్యాదు చేస్తే ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీతో పాటు పొదలకూరు పోలీసులను డిసెంబర్ 19న ఆదేశించారు.ఈ రోజుటి వరకు ఏ స్థాయిలోనూ అధికారులు స్పందించకపోవడంతో ఇప్పుడు నెల్లూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశానుసత్యాగ్రహం సమయంలో మేం మీడియా సాక్షిగా చూపించిన అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు ఏమయ్యాయి.మావోయిస్టులు ఎత్తుకెళ్లారా, ఉగ్రవాదులు తీసుకెళ్లారా, గంజాయి బ్యాచ్ ఎత్తుకెళ్లిందా..లేక కాకాణి గోవర్ధన్ రెడ్డి బ్యాచ్ తీసుకెళ్లిందామొత్తంగా వరదాపురంలోని మైన్లలో నుంచి వందల కోట్ల రూపాయల విలువైన క్వార్ట్జ్ ను కాకాణి మైనింగ్ మాఫియా లేపేసింది.ప్రభుత్వ భూములు, మేత పోరంబోకులు, దేవాదాయ శాఖ భూముల్లోని విలువైన ఖనిజాన్ని కాకాణి మాఫియా కొల్లగొడుతోంది.

ప్రకృతి ప్రసాదించిన వేల కోట్ల విలువైన ప్రజల సొత్తును మాఫియా లేపేస్తుంటే అధికారులు వాటాలు తీసుకుని చెక్కభజన చేసుకుంటున్నారు . పైన పేర్కొన్న అధికారులందరూ వాటాలు తీసుకోకపోతే చర్యలు తీసుకునేందుకు ఎందుకు జంకుతున్నారు..ఎవరిని చూసి భయపడుతున్నారు కలెక్టర్, ఎస్పీ కంటే హెడ్ కానిస్టేబుళ్లు మేలుగా ఉన్నారు..కనీసం దొంగలనైనా పట్టుకుంటున్నారు కానిస్టేబుళ్లు కష్టపడి దొంగలను పట్టుకొస్తే వారికి ముసుగులేసి నిలబెట్టి ఎస్పీ మీడియాతో గొప్పలు చెప్పుకుంటూ, ఫొటోలకు ఫోజులిస్తూ గడిపేస్తున్నారు అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు రెడ్ హ్యాండెడ్ గా దొరికితే మాత్రం ఆయన స్పందించరు. సైదాపురం నుంచి రాపూరు వరకు, గూడూరు నుంచి పొదలకూరు వరకు ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ మైనింగ్ చేస్తున్నా పట్టుకోరుమొత్తంగా ఆర్నెళ్లలో 3 వేల కోట్ల విలువైన తెల్లరాయిని కొల్లగట్టేశారు. ఆధారాలతో సహా అక్రమాలను బయటపెట్టినా పట్టించుకోని కలెక్టర్, ఎస్పీ, సీఎస్, డీజీపీ, డీఎంజీలపై నెల్లూరు రూరల్ స్టేషన్ లో ఫిర్యాదు చేశా.ఇక్కడితో వదిలిపెట్టను. కోర్టును కూడా ఆశ్రయించబోతున్నాం. బుధవారం రాత్రి కూడా వరదాపురంలోని మైన్లలో అక్రమ మైనింగ్ కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మైనింగ్ తో పాటు వరదాపురంలో వెలుగుజూసిన ప్రమాదకరమైన పేలుడు పదార్థాల విషయమై చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

## ఆర్టీసీ లోని ఒప్పంద కార్మికుల ను పర్మినెంట్ చేయాలి.

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని సి. ఐ.టి యు రాష్ట్ర నాయకులు తులసీ రామ్ డిమాండ్ చేశారు. గురువారం గూడూరు పట్టణంలోనీ ఆర్టీసి డిపోను సందర్శించి పనిచేసే కార్మికులను కలసి వారి సమస్యల పై ఆరాతీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికుల సమస్యల పై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరకు పోరాడుతామన్నారు. గూడూరు డిపోలో ఖాళీగా వున్న డ్రైవర్ పోస్ట్ లను భర్తీ చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డ్ ఇవ్వాలన్నారు.కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలన్నారు. ఈ.ఎస్. ఐ , పి.ఎఫ్ ను అమలు చేయాలన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈయన వెంట సి. ఐ.టి. యు పట్టణ కార్యదర్శి సురేష్ , నాయకులు తదితరులు పాల్గోన్నారు..

## జిల్లా వైకాపా యూత్ వింగ్ లో పోలిరెడ్డికి పదవి.



**ముత్తుకూరు, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్)** జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ నందు ముత్తుకూరు మండలానికి కీలకమైన పదవులు పార్టీ అధిష్టానం కేటాయించింది. పిడతా పోలూరు గ్రామానికి చెందిన యువ నాయకులు పోలిరెడ్డి అనిల్ రెడ్డి జిల్లా లో బాధ్యతలు చేపట్టారు. వైకాపా యూత్ వింగ్ సహాయ కార్యదర్శిగా నియామకం కావడం జరిగింది. గురువారం ఈ విషయాన్ని పార్టీ తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి , మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా వైకాపా సంయుక్త కార్యదర్శి పోలి రెడ్డి చిన్నపరెడ్డిలకు యూత్ వింగ్ సహాయ కార్యదర్శి పోలిరెడ్డి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు

## పరిశుభ్రత, రక్తహీనత పై విద్యార్థినిలకు అవగాహన.




**ముత్తుకూరు, డిసెంబర్ 28( మేజర్ న్యూస్)** అదాని ఫౌండేషన్, ఆ దాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో గురువారంఅదాని విద్యా మందిర్ నందు విద్యార్థినిలకు బహిష్టు పరిశుభ్రత, రక్తహీనత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి నుండి పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలకు పై రెండు అంశాలపై అవగాహన కలిగించారు ఆరోగ్య శిబిరం వద్దకు వచ్చిన విద్యార్థినులకు హిమోగ్లోబిన్, రక్త పరీక్షలు, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 207మంది విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు వైద్య నిపుణులు చేశారు. అదేవిధంగా ఉచితంగా మందులు పంపిణీ జరిగింది. వైద్య నిపుణులు గాయత్రి ,సిహెచ్ సుహార్శన్ వైద్య పరీక్షలు చేశారు.

### జనసైనికులతో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు భేటీ.



కలిగిరి మండలంలోని మాజీ ఎమ్మెల్యే బి. వెంకట రామారావు జనసేన నాయకులు కృష్ణంశెట్టి దిలీప్ కుమార్ ని తన స్వగృహంలోని భేటీ అయ్యారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి జనసేన కలిసి నియోజకవర్గంలో పోటీ చేస్తుందని టీడీపీ ఎమ్మెల్యే గా బొల్లినేని వెంకట రామారావు గా పోటీ చేయుచున్నాను అని నన్ను జనసేన సైనికులు టిడిపి కార్యకర్తలు అఖండ మెజార్టీ తో గెలిపించాలని కృష్ణం శెట్టి దిలీప్ కుమార్ ని తన స్వగృహంలోని కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజ్జం కృష్ణారెడ్డి ,ఉసా మధు ,బోగ్గవరపు వేణు, కృష్ణం శెట్టి శ్రీనివాసులు ,పాల్గొన్నారు.బి

## డాక్టర్ ప్రశాంత్ స్నేహల నిశ్చితార్థ వేడుకలకు హాజరైన తాజా మాజీ ఎమ్మెల్యేలు



### ఆశీర్వాదాలు అందించిన ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు

**వింజమూరు మేజర్ న్యూస్**జిల్లాస్థాయిలో ప్రత్యేక డాక్టర్ గా పేరు ప్రఖ్యాతలు ఘటించి డి ఎం హెచ్ ఓ గా బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొంది మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరులో ప్రముఖ పిల్లల వైద్యునిగా సేవలందిస్తున్న డాక్టర్ మా శిలామణి కుమారుడు డాక్టర్ ప్రశాంత్ స్నేహల నిశ్చితార్థ వేడుకలకు ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి నిశ్చితార్థ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డాక్టర్ మా శిలామణి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గత 45 సంవత్సరాలుగా నాకు అత్యంత సన్నిహితుడు అని తెలిపారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు టిడిపి ప్రభుత్వంలో ఉదయగిరి హాస్పిటల్ చైర్మన్గా నియమించి గౌరవించిన నా శ్రేయోభిలాషి అని తెలిపారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ఎలాంటి సహాయము అడిగిన నేను ఉన్నానంటూ ప్రభుత్వ ఆసుపత్రికి అడిగిన సౌకర్యాలు అందించిన దాత అని మంచి మిత్రుడు అని తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న సమయంలో మెట్ట ప్రాంతానికి ఎంతో అభివృద్ధి చేశారని, ఆప్యాయత పలకరింపుకు ఆయనే నిదర్శనం అన్నారు. అంతటి పెద్దలు నా కుమారుడు నిశ్చితార్థ వేడుకలకు హాజరై ఆశీర్వదించడం నాకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలికులు వికాస్ హరి కృష్ణ మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాసులు యాదవ్ గణపం సుదర్శన్ రెడ్డి ఏగినేని శ్రీనివాసులు నాయుడు తదితరులు ఉన్నారు.

## లెప్రసీ గుర్తింపులో ఆశావాలంటీర్లు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో అతని గుర్తించేందుకు ఆశా వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు మండలంలో పనిచేస్తున్న 31 మంది ఆశా వాలంటీర్లు గ్రామాలలో ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నారు గ్రామంలోని వ్యక్తులను పరిశీలించి వారి శరీరంపై రాగి మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వాటిపై స్పర్శ ఉందో లేదో పరిశీలించి వెంట్రుకలు లేని మచ్చలను కూడా గుర్తించి వ్యాధి నిర్ధారణగా నిర్ణయిస్తామని ఆశా వాలంటీర్ల సంఘ అధ్యక్షురాలు అరుణ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీరంపై మచ్చలు ఉన్న వ్యక్తులు భయపడాల్సిన అవసరం లేదని ఇది కేవలం కాంట్రాక్టు ద్వారానే వస్తుందని ఇలాంటి మచ్చలు స్పర్శ లేకుండా ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి తగిన చికిత్సను పొందాలన్నారు అలాంటి వ్యక్తులు సుమారు 5 లేదా 6 నెలలు చికిత్సను తీసుకున్నట్లయితే వ్యాధి తగ్గిపోతుందని భయపడాల్సిన అవసరం లేదని వారికి తెలిపినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ వాలంటీర్లు ఉన్నారు

## డెత్తలు, మైగ్రేషన్, ఓటర్ల పై ప్రత్యేక దృష్టి..



### ఆర్డిఓ మధులత...

**సంగం. మేజర్ న్యూస్.**.సంగం తహసిల్దార్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత బిఎల్ఓ లతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలను బి ఎల్ ఓ లు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జీరో డోర్ నంబర్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా డెత్ లు,మైగ్రేషన్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. 18 నుండి 21 సంవత్సరం లోపు యువతీ యువకులు నూతన ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,డిప్యూటీ తహసీల్దార్ లు ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రాజ నారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులకి పిఎస్ఆర్ ఆర్థిక సాయం.

**బోగోలు మేజర్ న్యూస్:–**ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై నెల్లూరులోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బోగోలు మండలం తిప్ప గ్రామానికి చెందిన బొచ్చు రమేష్ కుటుంబ సభ్యులకు పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పసుపులేటి సుధాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## కామిరెడ్డి చేతుల మీదుగా ఆటో పంపిణి



**పెళ్ళకూరు మేజర్ న్యూస్ :** ఉన్నతి పథకం కింద వడ్డీలేకుండా శులబ వాయిదాలతో ఆటో కొనుగోలు చేసిన వైపురి ఉషారాణికి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. జిల్లాలో పెళ్లకూరు మండలానికి ఉన్నతి పథకం కింద సులభ వాయిదాలతో వడ్డీ లేకుండా ఆటో కొనుగోలు చేసుకునేదానికి అవకాశం లభించిందని ఎపియం మునిరాజా తెలిపారు. ఈ అవకాశం మండలంలోని చిల్లకూరు పంచాయతీ లోని వర్షం గ్రూప్ సభ్యురాలు వైపురి ఉషారాణి కి వరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి స్థానిక సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి సీసీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు.



**బోగోలు మేజర్ న్యూస్:–** బోగోల మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఆలయ సిబ్బంది. గడచిన మూడు నెలలకు గాను స్వామివారికి భక్తులు కానుకలు సమర్పించగా హుండీ ఆదాయం రూ// 12,64,051 వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి ధర్మ కర్తల మండలి సభ్యులు ఆరవ రాధాకృష్ణ కార్యనిర్వహణాదికారి పాల్గొన్నారు.

## జీతం పెంచమని జగనన్నకు దండం పెడుతూ అంగన్వాడీల నిరసన.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరసన 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శివకవి ముకుంద, అంగన్వాడి నాయకులు %చీ% శ్యామలమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా 17 రోజుల నుండి సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా అనిపించడం లేదని, ఇంక మీదట సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈరోజు శిబిరంలో అంగన్వాడీలు నీకు దండం పెడతాం జీతం పెంచు అంటూ అడిగిన అంగన్వాడీలు వారి న్యాయమైన సమస్యలు తీర్చుకుంటే రాబోవు ఎలక్షన్లో నీకు దన్నం పెట్టిన చేతులతోనే నీ కుర్చీ లాగేదానికి కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి నాయకులు సంధ్య, కళావతి, మేరీ, ప్రమీల, నాగమ్మ, మునిరత్నమ్మ మరి కొంతమంది సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ మస్తానయ్య నూతన గృహప్రవేశం









## డాక్టర్ మస్తానయ్య నూతన గృహప్రవేశం

## ఎమ్మెల్యే, ఇతర ప్రముఖులు హాజరు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి.మస్తానయ్య, శ్రీమతి మమత లు నిర్మించుకున్న నూతన గృహాన్ని గురువారం అర్చకుల వేద మంత్రాలతో ప్రారంభించారు. సత్య నారాయణ వ్రతం నిర్వహించారు. ఈ గృహప్రవేశం కార్యక్రమానికి డాక్టర్ మస్తానయ్య – మమత దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మేకపాటి విక్రమ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, వైసిపి నాయకులు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, మున్సిపల్ జె సి ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, వైసీపీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, శ్రీ వేంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్, ఇందూరు వెంకట రమణా రెడ్డి, తెలుగుదేశం పట్టణ, మండల అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచల చౌదరి, బీజెపి నాయకుడు కుడుముల సుధాకర్ రెడ్డి, సిపిఎమ్ నాయకులు నాగయ్య, సంధాని, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, డాక్టర్ మస్థానయ్య బంధుమిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం





### -సి ఎం మొండి వైఖరి విడనాడాలి

### -రాస్తా రోకో నిరసనలో నేతలు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అంగన్వాడీలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించినందున తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని పలువురు నేతలు వెల్లడించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో న్యాయమైన కోర్కెల సాధన కోసం చేపట్టిన నిరవదిక సమ్మె గురువారానికి 17వ రోజుకు చేరుకొని కొనసాగుతుంది. వారంతా స్థానిక ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సి ఐ టి యు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మెకు సి పి ఎం, తెలుగుదేశం, జనసేన, బి జె పి, కాంగ్రెస్ పార్టీలు, వివిధ ప్రజా, ఉద్యోగ సంఘాలు మద్దతిచ్చారు. కాగా మంగళవారం ప్రభుత్వం యూనియన్ ల ప్రతినిధులతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి, వారి జీతాలు పెంచేందుకు ససేమిరా అన్నారు దాంతో నిరవధిక సమ్మె కొనసాగించాలని, ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు వివిధ రకాల నిరసనలు తెలిపిన అంగన్వాడీలు గురువారం రాష్ట్ర పిలుపు మేరకు వందలాదిమంది అంగన్వాడీలు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రాస్తా రోకో నిర్వహించారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి పి. రాధ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి రెహానాబేగం, అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షురాలు శేషమ్మ, సిపిఎమ్ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సి ఐ టి యు మండల అధ్యక్షుడు నాగయ్య, కౌలు రైతు సంఘ నాయకుడు లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు. బుధవారం గుండెపోటుతో మృతి చెందిన తరుణవాయి అంగన్వాడీ కార్యకర్త ఇండ్ల వనమ్మ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మృతికి రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరవదిక సమ్మెచేస్తున్న అంగన్వాడీలు ప్రభుత్వం తమ కోర్కెలను ఆమోదించినందున మానసిక ఒత్తిడికి గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమాజానికి విశేష సేవలందిస్తున్న అంగన్వాడీ లు కనీస వేతనాలు చెల్లించాలని సమ్మె చేస్తుండగా ప్రభుత్వం కోర్కెలను ఆమోదించకుండా అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టడం, సచివాలయం సిబ్బందిచే నామమాత్రంగా కేంద్రాలను నడపడం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులను సేవలకు దూరం చేయడం దుర్మార్గమని వారు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. వారి సమ్మెతో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కు సేవలు నిలిచిపోయాయని జనాలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. అంగన్వాడీలు మాత్రం తమ న్యాయమైన కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మెను విరమించబోమని చెబుతుండగా తాము సంపూర్ణ మద్దతిస్తామని వివిధ పార్టీలవారు, సంఘాలవారు వెల్లడించారు. ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకుడు నాగయ్య, సి పి ఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ కార్యదర్శి పి. రాధ, సెక్టార్ లీడర్లు రమణమ్మ, సుప్రజ మస్తానమ్మ, పద్మావతి, సుప్రజ, విజయలక్ష్మి, విజయమ్మ, రూతమ్మ, జమీల, పుష్పకళ,, విజయభారతి, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, చేజర్ల, సంగం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను నిర్లక్ష్యం చేయడం విచారకరం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్య పరిరక్షణకు రేయింబవళ్ళు శ్రమించే మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అత్యంత బాధాకరం, విచారకరం అని మున్సిపల్ వైసీపీ రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి విమర్శించారు.ఆత్మకూర్ మున్సిపాలిటీ సి ఐ టి యు అనుబంధ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మె గురువారానికి 3వ రోజుకు చేరుకొని కొనసాగుతుంది.ఈ సమ్మె కు మద్దతు తెలిపిన 21 కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం మరియు కనీస వేతనం 26,500 ఇవ్వాలని మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని తక్షణమే వీరి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య పనులు చేస్తూ శ్రామిస్తున్న కార్మికులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కదం తగునా జగనన్నా అని సూరా ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఒంటెరు మల్లికార్జున యాదవ్, సిఐటియు నాయకులు, కార్మిక సంఘ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, గురవయ్య, భాస్కర్, చిన్నబాబు, ధనమ్మ, కమలమ్మ, శ్రీను,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

### ఘనంగా అఖిల భారత కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:**ఏఐసీసీ పిలుపుమేరకుఏపీసీసీ అధ్యక్షులు,శ్రీ గిడుగు రుద్రరాజు ఆదేశానుసారం అధ్యక్షులుశ్రీ లక్కరాజు రామారావు ఆదేశానుసారం పీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆత్మకూరు నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్,చేవూరు శ్రీధర్ రెడ్డి నాయకత్వంలోనెల్లూరు జిల్లా యూత్ కాంగ్రెస్అధ్యక్షులు,వన్నం నాగరాజుఆధ్వర్యంలోఆత్మకూరులోనిరాజీవ్ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసికాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ,మిఠాయిలు పంచకున్నారుఅనంతరం,నాగరాజు మాట్లాడుతూఎంతో చరిత్రగల కాంగ్రెస్ పార్టీ,ఈ భారతదేశ స్వతంత్రంకోసం28-12-1885 తేదినకాంగ్రెస్ పార్టీ స్థాపించిస్వాతంత్రం తేవడంలో ఎంతోకీలక భూమిక పోషించిఎంతోమంది కాంగ్రెస్ వారు ప్రాణాలు అర్పించి బ్రిటిష్ వారిచెర నుండి దేశానికిస్వాతంత్రం తీసుకొని వచ్చిఈ దేశానికి మొట్టమొదటిప్రధాన మంత్రి,శ్రీ పండిట్ జవహర్ లాల్ బాధ్యతలు చేపట్టిఈ దేశానికి దశ దిశ చూపించి ఎన్నో సంస్కరణలు తెచ్చి భవితరాలకు ముందే ఉంహించి బాటలు వేసినమహానుభావులు స్థాపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈనాడు దేశంలో వున్నా భారతీయ జనతా పార్టీదేశాన్ని నిర్వీర్యం చేస్తూమతాల మధ్య విద్వేషాలురెచ్చగొడుతూ నియంతల పరిపాలిస్తూ ఆనాడుకాంగ్రెస్ పార్టీ స్థాపించినప్రభుత్వ సంస్థలను ప్రవేటికరణచేస్తూ దేశాన్ని అప్పులు పాలు చేసి సర్వనాశనం చేస్తూ,పరిపాలన చేస్తున్నారుదేశ ప్రజలు బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సిద్ధంగాఉన్నారు దేశానికి కాంగ్రెస్ పార్టీఅవసరం ఉంది అని భావించుకొని ఉన్నారుఈ దేశానికి కాబోయే ప్రధానిశ్రీ రాహుల్ గాంధీ కాబోతున్నారు అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం అనిఅన్నారు,ఈకార్యక్రమంలో,ఆత్మకూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగంగపట్ల రాంకి,కాంగ్రెస్ నాయకులురసూల్,మస్తాన్ నాయుడు, విష్ణు,వేణు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ వివాదం పై.. భీమవరం లో దారుణ హత్య





**మర్రిపాడు మేజర్ న్యూస్:** కులం కాదు మతం కాదు పార్టీ కాదు అంతకంటే రాజకీయం కాదు కానీ ఏమి జరిగిందో ఏమిటో తెలియదు గానీ భూ వివాదంపై దాయాదుల మధ్య ఇరువర్గాలు ఘర్షణ పడ్డాయి. ఫలితంగా ఓ ప్రాణం బలైపోయింది. ఏకంగా ట్రాక్టర్ గేజీలతో తొక్కించి గురయ్యాలా చేసింది. దీంతో ఒక్కసారిగా గ్రామం ఉలిక్కిపడింది. ఈ సంఘటన జిల్లాలోని మర్రిపాడు మండలం భీమవరం పంచాయతీ వడ్డీ పాలెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఆత్మకూరు డిఎస్పి కోటిరెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపాడు మండలం భీమవరం పంచాయతీ వడ్డీ పాలెం గ్రామానికి చెందిన మంద రామరత్నారెడ్డి మంద రఘురామిరెడ్డి కుటుంబాలకు సంబంధించి భూ వివాదం పై ఎన్నో సంవత్సరాలనుంచి వివాదం చోటుచేసుకుని ఉంది. ఈ తరుణంలో పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఈ సమస్యను తెలిపినప్పటికీ పరిష్కరించిన పాపాన పోలేదు. ఈ తరుణంలో మంద రఘురామిరెడ్డి భార్య కృష్ణవేణి ని వివాద కక్షలతో కారణంగా పొలంలో చలకపారతో స్పృహ తప్పి పడిపోయింది. దీంతో రఘురామిరెడ్డి కోపద్రోహుడై పొలంలో గేజీల ట్రాక్టర్ తో దున్నుతున్న తరుణంలో రామరత్నారెడ్డి పై ఒక్కసారిగా అతనిపై రాణించాడు. దీంతో రామరత్నారెడ్డి రక్తస్రావాలతో క్షతగాత్రులయ్యాడు. ఫలితంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ తీవ్రంగా పెరిగింది. గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో మర్రిపాడు ఎస్సై విశ్వనాథరెడ్డిని స్వయంగా జీబులో ఎక్కించుకొని ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. ఈ ఘర్షణలో మండలంలో ప్రధానంగా వైసీపీ బాధ్యతలు నిర్వహిస్తున్న మంద రామచంద్రారెడ్డి మరొకరు తీవ్ర గాయాలు గురయ్యారు. అయితే మంద రామరత్నారెడ్డి (65) ఆత్మకూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన ఫస్ట్ సర్పంచ్ భర్త కావడం మాజీ సర్పంచ్ కావడం విశేషం. సమాచారం అందుకున్న ఆత్మకూరు డిఎస్పి కోటిరెడ్డి తో పాటు సంఘం సీఐ రవి నాయక్ ఆత్మకూరు ముత్యాలరావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనసేన తెదేపా అధికారంలోకి రావడం ఖయం



**మేజర్ న్యూస్.కలిగిరి** 20 24 లో జనసేన టిడిపి అధికార0 లోకిరావడం ఖాయమని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి తెలిపారు. కలిగిరి లో శ్రీసాయి దత్త ఫర్నిచర్ అధినేత నీలి ఓబయ్య, మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జనసేన లో గురువారం భారీగా చేరికలు జరిగాయి. పంచాయితీ2 వార్డు సభ్యురాలు భర్త ఎన్,రవి కూడా జనసేనలో చే రారు. పైకార్యక్రమంలో భాగంగా జనసేన రాష్ట్ర అధ్యక్షులు ఆమంచి స్వాములు, బొల్లినేని, మనుక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా జరుగుతుందని విమర్శించారు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు.సైకో జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు అధికారంలో నుంచి దించడం ఖాయమన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఎవరు పోటీ చేసిన కలిసికట్టుగా అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. పై కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు విజయలక్ష్మి, కీర్తన, అర్చన ఉదయగిరి మా జీ ఉన్ మార్కెటింగ్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, చంచల్ బాబు యాదవ్, దిలీప్ పాల్గొన్నారు.

## జువ్వినట్టు లో ఇంటి పట్టాలు పంపిణీ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండలంలోని జువ్వినట్టు పంచాయతీలో ఇసుకనట్టు గ్రామంలో ఇటీవల రీసర్వేలో గ్రామ నత్తం లోఉన్న 14 మందికి ప్రభుత్వం సుమిత్వ పథకం కింద ఇంటి నివాస పత్రాలను గురువారం తాసిల్దార్ నరసింహారావు జువ్వినట్టు పంచాయితీ సర్పంచ్ మధు రెడ్డి వాకాడు మండల పంచాయతీ విస్తరణ అధికారి చేతుల మీదుగా 14 మందికి ఇసుకనట్టు వారికి పట్టాలు పంపిణీ చేశారు అందులో భాగంగానే ఇసుకనట్టు స్మశాన వాటిక దారి లేదని సర్పంచ్ మధు రెడ్డి తాసిల్దార్ నరసింహారావు దృష్టికి తీసుకెళ్లారు ఆయన సర్వే జరిపించి ఈ పరిష్కారం చేస్తామని దారిని కల్పిస్తామని తాసిల్దార్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్, విఆర్ఓ పంచాయతీ కార్యదర్శి సచివాలయం సర్వే శ్రీనివాసులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మత్స్యకారులు

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు తాసిల్దార్ కు నరసింహారావుకు గురువారం పూడి రాయదొరువు గ్రామ పంచాయతీలోని పూడి కుప్పం గ్రామ మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు.మేము పెద్దల కాలం నుండి సముద్రం ఒడ్డున కాపురం ఉంటున్నామని సుమారు 40 కుటుంబాల వారము సముద్రంలో చాపల వేట చేసుకొని జీవించే వారమని మాకు ఎవరికీ ప్రభుత్వ భూములు లేవని పట్టా భూములు లేవని వారు తాసిల్దార్ కు వినతి పత్రం నుంచి ఆవేదన వెల్లబుచ్చారు. చిన్నతోట గ్రామం సరిహద్దుల్లో పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ భూములు సర్వేనెంబర్ 120,117 ఇంకా పలు సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు ఉన్నాయని అది ఒక చిన్నతోట వారికి హక్కు ఎలా వస్తుందని పంచాయతీలోని భూమిలేని నిరుపేదలకు కూడా హక్కు ఉంటుందని అందుచేత మా 40 కుటుంబాలకు తమరు దయవుంచి మాకు ప్రభుత్వ భూములు ఇప్పించవలసిందిగా పూడి కుప్పం కాపులు మహిళలు తాసిల్దార్ని కోరారు. అందులో భాగంగానే వాకాడు ఎంపీపీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ వాటంగారి వెంకటరమణయ్య కు పూడి కుప్పం గ్రామస్తులు వినతి పత్రం అందజేసి చిన్న తోట నుంచి పూడికుప్పం కు మూడు కిలోమీటర్లు దూరం ఉందని రోడ్డు సొంత నిధులతో మట్టి రోడ్డు వేసుకున్నామని ఆ రోడ్డు వరదల కారణంగా కొట్టుకుపోయిందని రాకపోకలకు ఇబ్బంది ఉందని మత్స్య సంపదను అమ్ముకోవాలంటే వ్యాపారస్తులు ఎవరు గ్రామంలోకి రావడం లేదని తల మీద మోసి ఇంటింటికి తిరిగి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అదేవిధంగా స్కూలు పిల్లలు స్కూలుకు పోవడానికి వీలు లేకుండా ఇంటి దగ్గరే ఉండిపోతున్నారని మహిళలు ఆవేదన వెళ్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో పేట మురళి మూర్తి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


సూర్య

శుక్రవారం 29 డిసెంబర్ 2023

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన.



**విడవలూరు మేజర్ న్యూస్.** మండలంలోని పలు గ్రామాల్లో సినార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా సినాద్ సమస్త ప్రాజెక్ట్ డైరెక్టర్ జవహర్ మాట్లాడుతూ సినార్డ్ స్వచంద సేవా సంస్థ ద్వారా జిల్లాలో 9 మండలాల్లో రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు అలాగే డి కే ఏ ఆస్ట్రియా వారు అందిస్తున్న సహాయ సహకారాలతో రైతులకు పండ్ల మొక్కలు, కూరగాయలు మొక్కలు విత్తనాలు పంపిణి చేయడం, మరియు వాటి పెంపకం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు ఈ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను సాధించవచ్చునని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోఈ రోజు సమస్త పియం ప్రవళిక వెలుగు ఏటీఎం హరి ఏపీవో సోఫియా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా అమరావతి స్కూల్

**పొదలకూరు మేజర్ న్యూస్ .** జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం సెలక్షన్ బోర్డు సభ్యునిగా పొదలకూరు అమరావతి పీఈటీగా పని చేస్తున్న సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు చాగలేటి వెంకటేశ్వర్లును ఎంపిక చేశారు. ఇటీవల రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ సంఘం జిల్లా కమిటీని ముగ్గురు సభ్యులతో ఎంపిక చేసింది. అందులో వెంకటేశ్వర్లుకి చోటు కల్పించారు. జిల్లాలో స్థానం కల్పించ డంపై వెంకటేశ్వర్లును అమరావతి స్కూల్ యాజమాన్యం కె.సురేష్,ఉపాధ్యాయులు, మిత్రులు పలువురు అభినందించారు.

## వెంకటగిరిలో ప్రోటోకాల్ రచ్చ... రూరల్ మండల వైసీపీ నాయకుల్లో అసంతృప్తి

**వెంకటగిరి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వెంకటగిరి వైసీపీ లో విభేదాలు రోజురోజుకి బగ్గుమంటున్నాయి.ప్రభుత్వ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కనీసం ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారుల నుండి ఆహ్వానం రావడం లేదని వెంకటగిరి వైసీపీ మండల అధ్యక్షురాలు తంబిరెడ్డి తనుజరెడ్డి, గ్రామ సర్పంచ్లు అధికారుల పై ఆరోపణ చేసారు.ప్రజల నుండి ఎన్నికైబడిన ప్రజాప్రతినిధులకు అధికారుల వద్ద విలువ లేకపోతే మా పదవులకి ప్రజల వద్ద విలువ ఏం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేసారు.నేదురుమల్లి కార్యాలయం నుండి వస్తున్న సమాచారం ప్రకారమే మేము ఆహ్వానం ఇస్తున్నామని ఎంపిడిఓ చెప్పడం దారుణమని వైసీపీ ఇంచార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని పరోక్షంగా విమర్శించారు మండల వైసీపీ నాయకులు.



# పుస్తక మహెూత్సవాన్ని జయప్రదం చేయాలి



**కొండాపురం, మేజర్ న్యూస్ ::** విజయవాడలో జరుగుతున్న పుస్తక మహెూత్సవాలను విజయవంతం చేయాలని పుస్తక ప్రియుడు , సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో డిసెంబర్ 28 నుంచి జనవరి 7 వరకు 11 రోజులపాటు 34వ విజయవాడ పుస్తక మహెూత్సవం జరుగుతుందన్నారు.ఈ ఏడాది మొత్తం 200 పుస్తక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పుస్తక ప్రదర్శన ఉంటుంది. పుస్తక మహెూత్సవ ప్రాంగణానికి విశాఖపట్నం బుక్ సెంటర్ అధినేత దివంగత వరహాలు చెట్టి పేరు పెట్టారు. ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత కేతు విశ్వనాథరెడ్డి, విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు శ్రీరమణ పేరు పెట్టారని తెలిపారు. జనవరి 1న పుస్తక ప్రియుల పాదయాత్ర ఉంటుందన్నారు.

## వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుచేసుకోవడం అభినందనీయ.

### మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్.

**గూడూరు రూరల్.మేజర్ న్యూస్..** గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సదస్సుకు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ సదస్సును ఏర్పాటుచేశారు.ఈ సదస్సుకు మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,ఆర్.టి.వో ఆదినారాయణ,జడ్పీటీసీ సభ్యురాలు యామిని,సీఐ దశరధ రామారావు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ విలేకరులు అందరూ కలిసి అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఇన్సూరెన్స్ కల్పించడం సంతోషదాయకమని అభినందించారు. విలేకరులు సూటు,బూటు



వేసుకున్నా.వారి ఆర్దిక పరిస్దితి అంతంతమాత్రమేనని తెలిపారు.వారు వార్తలు రాస్తే ఇబ్బందులు పడాల్సిందేనని,పవర్ ఫుల్ అని తెలిపారు. 1995నుండి తనకు విలేకరులు తెలుసునని లోకల్ గా ఉంటుండడంతో వారితో పరిచయాలున్నాయన్నారు. విలేకరుల సంక్షేమం కోసం తనవంతు క్రుషి చేస్తానని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షుడు శ్రీనివాసులురెడ్డి,సీపీఐ పట్టణ కార్యదర్శి కాలేషా,టిడిపి మండల అద్యక్షుడు వెంకటేశ్వర్లురాజు, ప్రగతి సేవాసంస్థ అద్యక్షుడు కడివేటి చంద్రశేఖర్,గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

## ఏఎస్ పేట మండల యువజన విభాగ అధ్యక్షులుగా రమేష్



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్పేట మండల యువజన విభాగ అధ్యక్షులుగా కేతు బోయిన రమేష్ ను వైఎస్ఆర్ పార్టీ ఎంపిక చేసిందని తెలిపారు తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ తనకు ఏఎస్ పేట మండల యువజన విభాగ అధ్యక్షులుగా నియమించడంపై ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు తనకు ఈ అవకాశం కల్పించిన ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి అందుకు సహకరించిన ఏఎస్పేట మండల వైయస్సార్సీపికన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ లకు కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ తిరిగి మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు

## దర్గాను దర్శించుకున్న ఆర్డీవో మధులత



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాను ఆత్మకూరు ఆర్డీవో కే మధులత గురువారం దర్శించుకున్నారు ఈ సందర్భంగాఆర్డీవో మధులతను దర్గా ఈవో మొహమ్మద్ హుస్సేన్ సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక దర్శనం చేయించారు ఆమె హజరత్ అమ్మవార్ల సమాధులను దర్శించుకున్నారు దర్గా ఈవో ఆర్డీవోకు అమ్మవారి గలేఫ్ ప్రసాదములు అందజేసీ దర్గా ప్రాముఖ్యతను వివరించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాతగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని దర్గా పవిత్రతను ఎన్నోసార్లు విన్నానని ప్రస్తుతం దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో దర్గా ఈవో 2 షేక్ షరీఫ్, డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కుమార్ దర్గా సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిఐ రవి నాయక్

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ ను గురువారం సంగం సిఐ ఎం.రవి నాయక్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి స్థానిక పరిస్థితులపై ఎస్ఐ పి నరేష్ తో చర్చించారు అనంతరం సిఐ రవి నాయక్ మాట్లాడుతూ సాధారణ తనఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగిందని అలాగే రికార్డులను పరిశీలించానన్నారు గత సంవత్సరం 2022 తో పోల్చుకుంటే ఈ సంవత్సరం 2023 క్రైమ్ రేటు తగ్గిందని శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయన్నారు త్వరలో రాబోవు నూతన సంవత్సరానికి సంబంధించి ఎలాంటి వేడుకలకు అనుమతులు లేవని నూతన సంవత్సరం రాత్రికి ఎవరు ఎలాంటి కార్యక్రమాలునిర్వహించరాదన్నారు ముఖ్యంగా యువత బైక్ రైడింగ్ రోడ్లపై కేకులు కట్ చేయడం బాణాసంచా కలుస్తూ సంబరాలు జరపడం వంటివి చేయరాదని అలా కాదని వ్యవహరించిన వారిపై పోలీస్ శాఖ తరపున చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు నూతన సంవత్సరం రాత్రికి పోలీస్ టికెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సిఐ వెంట ఎస్ఐ నరేష్ ఏఎస్ఐ సయ్యద్ నజీర్ భాష పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పోర్టు ఉద్యోగులకు ఉచితంగా హెల్మెట్లు .




**ముత్తుకూరు, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్ )**అదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులలో భద్రతా సంస్కృతిని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ ద్విచక్ర వాహనాల ద్వారా ప్రయాణించే ఉద్యోగులందరికీ ఉచితంగా హెల్మెట్‌లను గురువారం ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జిజేరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోర్టు సీఈవో జి జే రావు మాట్లాడుతూ పోర్ట్ లోని ప్రతి ఉద్యోగి భద్రత ప్రమాణాలను తప్పక పాటించి సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు .ఉద్యోగం తో పాటు వ్యక్తి జీవితం చాలా ముఖ్యమైందన్నారు ప్రతి ఒక వ్యక్తి సురక్షితంగా భద్రత చర్యలు పాటిస్తూ పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్స్ ధరించాల్సిందని అందుకోసం ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులకి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉద్యోగి లేదా కార్మికుడు ఇచ్చిన హెల్మెట్ ధరించకుండా పోర్ట్‌కు వస్తే, చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు .హెల్మెట్ ధరించడం లేదా సరైన భద్రత నాణ్యమైన సురక్షితమైన హెల్మెట్ ధరించడం ముఖ్యం అందుకు పోర్ట్ అత్యుత్తమ హెల్మెట్‌లను కొనుగోలు చేసి పోర్ట్‌కు ద్విచక్ర వాహనంలో వచ్చే ప్రతి ఉద్యోగి హెల్మెట్ ధరించేలా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాము" సీఈవో తెలిపారు. భద్రత పట్ల అదానీ గ్రూప్‌కు ఉన్న నిబద్ధతకు అనుగుణంగా ఈ చొరవ ఉందని శ్రీ రావు చెప్పారు. మా లక్ష్యం హాని శూన్యం. అనే పిలుపుతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్టు సి ఓ ఓ సంజయ్ కొత్త, రాజన్,బాబు,అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, కార్పొరేటర్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్, సేఫ్టీ హెడ్ రామకృష్ణ, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు,హెచ్ ఆర్ డి జి ఎం సిహెచ్ శ్రీనివాసులు వివిధ విభాగాల హెచ్వోడీలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన కానిస్టేబుల్ కుమారులు



**సీతారామపురం మేజర్ న్యూస్** 67వ జాతీయ స్విమ్మింగ్ పోటీలకు నెల్లూరు నగరంలో ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీతారామపురం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ పామనబోయిన చెన్నయ్య కుమారులు రవిచంద్ర, మణికంఠ లు ఎంపిక కావడంతో చెన్నయ్య సొంత ఊరు అయిన సీతారాంపురం గ్రామం లో ప్రజలు, సంబరాలు జరుపుకున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి సీతారాంపురం గ్రామానికి జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా చూడాలని కోరారు.జిల్లా స్థాయి పోటీలో పాల్గొని బంగారు పతకాలు సాధించిన వీరు, ఈనెల 31వ తేదీన ఢిల్లీలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరచి సొంత ఊరికి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని చెన్నయ్య కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ పామనబోయిన చెన్నయ్య మాట్లాడుతూ మా పిల్లలు ఈ స్థాయికి రావడానికి కారణమైన ఆక్వాటిక్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె సనత్ కుమార్, కోచ్ డి నాగరాజు కి ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టీసీ లోని ఒప్పంద కార్మికుల ను పర్మినెంట్ చేయాలి.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.**ఏపీఎస్ఆర్టీసీలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని సి. ఐ.టి యు రాష్ట్ర నాయకులు తులసీ రామ్ డిమాండ్ చేశారు. గురువారం గూడూరు పట్టణంలోనీ ఆర్టీసి డిపోను సందర్శించి పనిచేసే కార్మికులను కలసి వారి సమస్యల పై ఆరాతీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికుల సమస్యల పై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోరకు పోరాడుతామన్నారు. గూడూరు డిపోలో ఖాళీగా వున్న డ్రైవర్ పోస్ట్ లను భర్తీ చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డ్ ఇవ్వాలన్నారు.కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలన్నారు. ఈ.ఎస్. ఐ , పి.ఎఫ్ ను అమలు చేయాలన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈయన వెంట సి. ఐ.టి. యు పట్టణ కార్యదర్శి సురేష్ , నాయకులు తదితరులు పాల్గోన్నారు..

# పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టిన అంగన్వాడిలు..




గూడూరు, మేజర్ న్యూస్.అంగన్ వాడీ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ,వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సి. ఐ. టి. యు నాయకులు పేర్కొన్నారు.. అంగన్ వాడీలు తమ సమస్యలు పరిష్కారం కోసం తలపెట్టిన సమ్మె 17వ రోజుకు చేరుకుంది.ఈ నేపద్యంలో గురువారం అంగన్ వాడీలు గూడూరు పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూఅంగన్ వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత 17 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోవడంలేదన్నారు.ప్రభుత్వం బెదిరింపులకు తలొగ్గేది లేదన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే నిరసన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ అద్యక్షురాలు ఇంద్రావతి,రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సీఐటియు పట్టణ అద్యక్షుడు బీవీ రమణయ్య,నాయకులు సురేష్, ప్రసాద్, రమణయ్య,తదితరులు పాల్గొన్నారు..

## క్రీడాకారులకు బ్యాట్లు అందజేసిన ఆర్డీవో



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని స్థానిక పీర్ల మాన్యంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను ఆత్మకూర్ ఆర్డీవో కే మధులత సందర్శించి క్రీడలను వీక్షించారు అనంతరం క్రీడాకారులకు బ్యాట్లను అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతి ఒక్కరు రాణించాలని క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుతాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు యువత ఈ క్రీడా పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి పద్మజా రెడ్డి, తహసిల్దార్ పి లక్ష్మీనరసింహం, ఎంపీడీవో ఎం భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కుమార్, పంచాయితీ కార్యదర్శి షేక్ యస్దాని భాష, సర్పంచ్ భర్త మైనారిటీ నేత షేక్ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను తనిఖీ చేసిన

## ఎం ఈ ఓ మస్తానయ్య



**కోట, మేజర్ న్యూస్** మండల పరిధిలోని పలు ప్రాధమిక, ఉన్నత పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి దారా మస్తాన య్య గురువారం తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా పెదగోవిందపల్లి, సిద్దవరం, ఉచ్చురివారిపాలెం పాఠశాలల్లో పిల్లల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలును స్వయంగా పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.అనంతరం పెదగోవిందపల్లి ఉన్నత పాఠశాల లో జరుగుతున్న నాడు నేడు పనులను తనిఖీ చేసి మరుగుదొడ్లు ను పరిశీలించారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

## ఎంఈఓ ఎం. బాలకృష్ణారెడ్డి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** గ్రామాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం, నైపుణ్యాలను గుర్తించడమే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం లక్ష్యం అని మండల ఎంఈఓ 1 ఎం బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమశిల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు క్రీడల్లో ప్రావీణ్యం కలిగిన గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహంగా వారికి జిల్లాస్థాయిలో గుర్తింపు వచ్చేలా ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తోంది అన్నారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, జట్టు భావనను పెంపొందిస్తాయని అన్నారు. కోకో, కబడి, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ పోటీలను ప్రస్తుతం పంచాయతీ స్థాయిలో జరుగుతున్నాయని మంచి ప్రావీణ్యం కనపరచిన వారిని మండల నియోజకవర్గ స్థాయి పోటీలకు సెలెక్ట్ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పుల్లయ్య, హెచ్ఎం శంకరయ్య, సీనియర్ అసిస్టెంట్ కోడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నీటి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించండి





## -జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**నీటి లభ్యతను దృష్టి లో పెట్టుకుని పంటలు వేసుకోవడం,నీటి వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయనన్ ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో సాగునీటి విడుదల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ పంట కోతకు వచ్చే సమయంలో నీరు ఇవ్వలేక పోతే రైతాంగం ఇబ్బందులు పడతారని,అందువల్ల నీరు ఇవ్వలేని చోట నీరు ఇవ్వలేమని గ్రామాలలో రైతులకు ముందుగానే సూటిగా తెలియ జేయాలన్నారు.ఇరిగేషన్ అధికారులుగా ప్రజాప్రతినిధులకు పరిస్థితిని వివరించాలన్నారు.ఈ సమావేశం లో ఇరిగేషన్ %ాజు% కృష్ణ మోహన్, సోమశిల ఎస్ ఈ వెంకట రమణా రెడ్డి, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ మఈ హరి నారాయణ రెడ్డి ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ లు, డి ఇ.లు పాల్గొన్నారు.

# ఆమంచర్ల గ్రామంలో నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి



## సేవ జ్యోతి కాలనీ, అప్పయ్యకండ్రిగ కాలనీ, సిద్దవరప్పాడు గ్రామాలలో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల గ్రామ పంచాయతీలోని ఆమంచర్ల, సేవా జ్యోతి కాలనీ, అప్పయ్య కండ్రిగ కాలనీ లలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డు పరిమితి రూ. 25 లక్షలకు పెంచి నూతనంగా మంజూరు చేసిన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు గురువారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఆనం విజయకుమార్ రెడ్డి, నగరం మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్, ఆమంచర్ల గ్రామ ముఖ్య నాయకులు గేనేడీ వెంకటేశ్వర్లు నాయుడు (జీవీఎన్) తదితరులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. అదేవిదంగా సేవా జ్యోతి కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం సిద్ధవరప్పాడు దళితవాడలో నూతనంగా మంజూరు చేసిన ఆరోగ్య శ్రీ కార్డులను లబ్ధిదారులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా సిద్ధవరప్పాడు గ్రామంలో వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్, మంచినీరు బోరు, పైపులైన్ల నిర్మాణ పనులకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దారు సోమ్లా నాయక్, ఆర్ ఐ వెంకటేష్, ఆమంచర్ల ఎంపిటిసి బిట్ -2 ఎంపీటీసీ సభ్యులు సురేంద్రరెడ్డి, నారయ్య, మాజీ సర్పంచ్ రత్నయ్య, నరసయ్య, పెంచలయ్య, నారాయణ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు, శివాజీ నాయుడు, గంగయ్య, పుట్టయ్య, సుధాకర్, సురేష్, పెంచలయ్య, రఘురామయ్య, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కో అప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబినా, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వేలూరు శివ సునీల్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, ముడియాల రామిరెడ్డి, కొండేటి నరసింహరావు, వై శ్రీనివాసులు రెడ్డి, బెల్లకొండ వెంకయ్య, ఆమంచర్ల గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సమస్యలను వెంటనే తీర్చాలి.



## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం డిమాండ్.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ కార్మికుల నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు మూడవరోజు చేరిన సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్షా శిబిరంలో ఉన్న పారిశుద్ధ కార్మికులను సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి లు కలుసుకుని వారి నిరసనకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నిలవలు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో 130 మంది సూళ్లూరుపేట మున్సిపాలిటీ 15 పరిధిలో 125 మంది పారిశుద్ధ కార్మికులు తమ విధులు నిర్వహిస్తున్నారని, తన పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే పారిశుద్ధ కార్మికుల సమస్యలు తీర్చి వారికి నాలుగో తరగతి ఉద్యోగులతో సమాన వేతనాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు మాట తప్పి మడమ తిప్పి వారిని వీధులపాలు చేశారని విమర్శించారు. కరోనా మహమ్మారి విద్యను మించి దేశం మొత్తం అతలాకుతలమైన సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ కార్మికులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా కీర్తించి నేడువారిని కూరలో కరివేపాకు లాగా వదిలేసారని ఆయన ఆవేదన వెలబుచ్చారు. నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు డిమాండ్ చేస్తున్న న్యాయ సమ్మతమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, పట్టణ తెలుగు టిడిపి అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకుడు గూడూరు సుధీర్ రెడ్డి, కమ్యూనిస్టు నాయకులు శివకవి ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు గంగా ప్రసాద్, అవధానం సుధీర్, ఐ టి డి పి గోపాలకృష్ణ, నానబాల సుబ్బారావు మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఈఓ చేతుల మీదుగా ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట ఎం ఆర్ సి నందు ఈరోజు ఎంఈఓ 2 బి. మునిరత్నం చేతుల మీదుగా ఏపీటీఎఫ్ 2024 సంవత్సరం డైరీ వాల్ క్యాలెండర్ టేబుల్ క్యాలెండర్ జీవో బుక్ ఆవిష్కరించడం జరిగింది.

పై కార్యక్రమంలో నాయుడుపేట మండల శాఖ ఏపిటిఎఫ్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ సి అల్లెయ్య, రాజేష్ ఆనంద్, ఏ. చంద్రశేఖర్ బాబు, పి. శ్రీనివాసులు, జి. వెంకటేశ్వర్లు, ఎల్ మురళి. ఎం పరంధామయ్య. డి తిరుపాలు. పి గురు చంద్రశేఖర్ .విజయ్ కుమార్. శివానందం. తదితర సంఘ సభ్యులు హాజరైనారు.

రాబోయే నూతన సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని, విద్యార్థులు చదువులలో పురోగమించాలని, ఆంధ్ర రాష్ట్రం నూరు శాతం ఫలితాలు రాబట్టాలని నాయుడుపేట మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం ఆకాంక్షించారు. ఘనంగా ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరించడం జరిగింది.

# వైకాపా పరిపాలనలో వైద్యరంగం పటిష్టం.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.



**ముత్తుకూరు, డిసెంబర్ 28 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో వైద్య రంగాన్ని పటిష్టం చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పిడతా పోలూరు గ్రామపంచాయతీలో జగనన్న రెండో విడత ఆరోగ్యశ్రీ కార్డులు, ఉచిత బై జ్యూస్ ట్యాబులు పంపిణీతోపాటు పల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలు మంత్రి కాకాణి నిర్వహించారు. పంచాయతీ పాలకవర్గం అధ్యక్షతన ఈ కార్యక్రమాలు మంత్రి చేపట్టారు. మండల వైకాపా అధ్యక్షులు మెట్టావిష్ణువర్ధన్ రెడ్డి , నాయకులు చిన్నపరెడ్డి, ఎంపీపీ సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, కో ఆప్షన్ సభ్యులు జమీల్, వైకాపా సర్పంచులు కావలి విజయ్ కుమార్, కృష్ణవేణి, కృష్ణపట్నం ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, జిల్లా వైకాపా యూత్ వింగ్ సహాయ కార్యదర్శి అనిల్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడారు. ముత్తుకూరు మండలంలో అన్ని గ్రామాల్లో ఆ వైకాపా ప్రభుత్వంలో సుమారు 268 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామని మంత్రి అన్నారు. గతంలో పేద ప్రజలకు వైద్యం అనేది లేదని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల పాలిట దేవుడిగా నిలిచి ఆరోగ్యశ్రీ అమలు చేశారని ఇదే పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 25 లక్షల రూపాయల వరకు పేదలకు ఉచిత వైద్యం అందే విధంగా అమలు చేస్తున్నారని రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు